విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 05,నవంబర్ 2024

కమిషన్ ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర-డోన్ : ఉడుములపాడు దగ్గర కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల కమిషన్ ఏజెంట్ల ఆరాచకాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు.డోన్ పట్టణంలోని ఉడుముల పాడు దగ్గర ఉన్న కూరగాయల మార్కెట్ దగ్గర సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ మండలంలోని దాదాపుగా 42 గ్రామాల రైతులు డోన్ పట్ట ణంలోని ఉడుము పాడు గ్రామం పరిధిలో ఉన్న కూరగాయల మార్కెట్‌కు నిత్యం రైతులు కూరగాయలను మార్కెట్ తీసుకొ స్తుంటారన్నారు.అయితే పొద్దున 6 గంటలకు కూలి వాళ్లను తీసుకొని కూరగాయలు తెంపుకొని వచ్చేసరికి 12 గంటలు సమయం పడతా ఉందని, తీరా మార్కెట్ వచ్చేసరికి టెండర్లు సమయం అయిపోయిందని, మీరు సరుకు ఇక్కడే పెట్టుకోండి రేపు అమ్మేస్తామని లేదంటే తక్కువ రేట్‌కి వ్యాపారస్తునికి పిలిచి ఇంత రేటుకి ఇస్తావా లేదంటే ఇక్కడే ఉంచుకో అది నీఇష్టం అని రైతులకు చెపుతారన్నారు. రైతు దిక్కు తోచని పరిస్థితుల్లో ఏరోజు ఎసమయంలో మార్కెట్ ఉంటుందో రైతులు అయోమయ పరిస్థితి లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కొంతకి ఆటో కిరాయికి కూలీలకు వస్తాయని రైతుకి మరో మార్గం లేక తక్కువ రేట్ కి అమ్మేయాల్సి వస్తుందన్నారు.రైతులకు సరైన టైము మార్కెట్లో టైమింగ్ ఏర్పాటు చేయకపోవడం వలన రోజురోజుకు రైతులు భారీగా నష్టపోతున్నారని,ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన రైతుల గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. రైతుల సమస్యలను డోన్ మార్కెట్ దళారులు పరిష్కరించకుంటే సీపీఐ పార్టీ రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.అనంతరం డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ఇంతియాజ్ కూరగాయల మార్కెట్ కు వచ్చేరైతుల సమస్యల పైన పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. రైతు సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోటరాముడు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, ఏఐటియుసి నియోజవర్గ కార్యదర్శి అబ్బాసు, పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్, మహిళా సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి షమీం బేగం, మహిళసమైక్య మండల కార్యదర్శి లక్ష్మీదేవి, ఏ ఐ వై ఎఫ్ మండల నాయకులు రంగస్వామి, దివాకర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నీటిపాలైన చేతికొచ్చిన పంట

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువు గ్రామంలో తెలుగుగంగ అధిక నీటి ప్రవాహం వల్ల దాదాపు 100 ఎకరాల్లో వరి పైర్లు నీట మునిగాయి. పంట చేతికొచ్చి కోత కోసే సమయంలో నీరు అధికంగా పారుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దవంగలి సమీపంలోని లోతుకుంట అలుగు తెగడంవల్ళే ఈ దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చింతలచెరువుకు చెందిన వెంకటేశ్వర రెడ్డి 4 ఎకరాలు, నారాయణరెడ్డి 4 ఎకరాలు,నరసింహారెడ్డి 3 ఎకరాలు, బాలనరసి ంహుడు, బాలుగ్రం తదితర రైతులకు చెందిన సుమారు వంద ఎకరాలు చేతికొచ్చే వరి పైరు కుళ్ళి పోయే దశకు చేరుకుందని మరో 80 ఎకరాల్లో నీళ్ళు పారుతుండటంతో బీళ్లు గా మారాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తెలుగుగంగ అధికారులు స్పందించి 37వ బ్లాకు ద్వారా చింతలచెరువు కాలువకు వచ్చే నీటిని ఆపకుంటే భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోయారు. అధికారులు స్పందించి నీటిని ఆపాలని రైతులు కోరుతున్నారు.

6న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు ఈనెల ఆరో తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎంపీపీ కె.నాగవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,ఆయా శాఖల మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు అందరూ వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను మండల కార్యాలయంలో అందజేయాలని కోరారు.

డీలర్లపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండలంలోని ఎనిమిది మంది రేషన్ డీలర్ల పై క్రమశిక్షణ చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాకరవాడ, ఒంటెద్దుపల్లె, రూపనగుడి, ఆర్. పాంపల్లె, పడిగేపాడు, ఉయ్యాలవాడ 2, బోడెమ్మనూరు, సర్వాయిపల్లె, గ్రామాలకు చెందిన చౌక దుకాణ డీలర్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండడం, స్టాకు వివరాలను రిజిస్టర్ లో పొందుపరచకపోవడం, లైసెన్స్ ఉన్నచోట కాకుండా వారికి నచ్చిన చోట స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకొని అమ్మకాలు జరుపుతున్నట్లు తాము చేపట్టిన తనిఖీల్లో బయటపడడంతో డీలర్ల వ్యవహార శైలిపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు ఆయన స్పష్టం చేశారు.

జీవన ప్రమాణాల మెరుగుకు సర్వే

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని చెంచుగూడెంలలో జరుగుచున్న సర్వేను ఆత్మకూరు డి ఎల్ డి ఓ సూర్యనారాయణ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సోమవారము పర్యవేక్షించడం జరిగినది. చెంచుల స్థితిగతులను వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు.

అక్రమ కట్టడాలు తొలగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ శివారులోని వేణుగోపాలయ్య తోటలోని జి ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లోని అక్రమ కట్టడాలైనటువంటి , ప్రహరీ గోడ , స్విమ్మింగ్ పూల్, బాత్రూంలను రెవిన్యూ అధికారులు, కూడా అధికారులు తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పక్కనే జురెరు వాగు ప్రవహిస్తుండడంతో 30 అడుగుల బఫర్ జోన్ వదిలి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా వాటికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణ పనులను జెసిబి సహాయంతో తొలగించినట్లు తెలిపారు. యజమానికి పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నారాయణరెడ్డి, ఈవో సతీష్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ..

విశాలాంధ్ర - పాములపాడు : యువతకు పారిశ్రామిక రంగం , ఉపాధి కల్పన కల్పించేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు నైపుణ్య గణన సర్వే నిర్వహించేందుకు ఏర్పాట్లలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పాములపాడులో ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సచివాల సిబ్బందికి నైపుణ్య గణన సర్వే పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ యువతకు ఇచ్చే నైపుణ్య గణన యొక్క ప్రాథమిక లక్ష్యం యువతలోని ప్రతిభను వెలికితీయడం వారికి అవసరమైన శిక్షణను అందించడం, చివరికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉపాధి కల్పన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.అనంతరం వారికి శిక్షణ అధికారులు శిక్షణ ఇచ్చారు.

సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని సీఎం రోడ్డు నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు 8 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ కమాల్ సాహెబ్ తెలిపారు. సోమవారం నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎంపీడీవో భాగ్యలక్ష్మి ,ఏఈ కమల్ సాహెబ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రోడ్డు లేక సిబ్బందితో పాటు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవడంతో సీఎం రోడ్డు నుండి సబ్ స్టేషన్ వరకు నూతన సీసీ రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వీరి వెంట సచివాలయం ఇంజనీర్లు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : టీడీపీ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండి న్యాయం చేస్తానని రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం నందు సోమవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పట్టణానికి చేరుకున్న రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామ టిడిపి నాయకులతో మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్టిపాడు సుబ్బారెడ్డి, కలుగొట్ల అర్జున్ రెడ్డి, అమ్మడాల మద్దిలేటి, గులదుర్తి సుదర్శన్ రెడ్డి, వెలగటూరు ధనుంజయుడు, బిజినవేముల ఉసేనయ్య, వల్లంపాటి సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, లింగాల నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAIK RAMIJA BEE W/O SHAIK MOHA MMAD ZOOHAR, H.No : 7-225, Nadigadda, Nandyal - 518501, Nandyal dist, A.P. hereby state that I have chan ged my name as SHAIK RAMIJA BEE (OLD NAME) To SHAIK RAMI JABI (NEW NAME) and known as SHAIK RAMIJABI.

డోన్‌లో ఘరానా మోసం

▶ఆగిన పెళ్ళిళ్ళు, ఫిర్యాదు చేయని బాధితులు

▶కొంప ముంచిన ఆధిక వడ్డీ ఆశ

విశాలాంధ్ర - డోన్ రూరల్ : మధ్యతరగతి వారే కాకుండా ఎక్కువ వడ్డీ వస్తుందని అత్యాశపరులు లక్షల రూపాయలలో పెట్టుబడి పెట్టి నిట్ట నిలువునా మునిగిపోయారు. లక్ష రూపాయలు తమ సంస్థలో పెట్టుబడి పెడితే నెలకు వడ్డీ రూపంలో పది వేలు చెల్లిస్తామని అనేక మంది నుండి డబ్బు వసూలు చేసి దాదాపు 340 మంది సభ్యుల నుండి 25 కోట్ల రూపాయలను కొల్లగొట్టినట్లు సమాచారం. పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకుల బంధువులు, పోలీసులు,వైద్య వృత్తికి చెందిన వారే కాకుండా గ్రామీణ ప్రాంతానికి చెందిన పలువురు ఆ సంస్థలో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది.స్థానిక శ్రీరామ టాకీస్ ప్రక్కన ఉన్న భవన సముదాయంలోని పై అంతస్తులో కార్యాలయము తెరచి ఎటువంటి అనుమతులు లేకుండా పలువురితో డబ్బు వసూలు చేసి బిట్కాయిన్ ఆన్లైన్ లో పెట్టినట్టు బాధితులు వాపోతున్నారు. సదరు మోసగాన్ని నమ్మి హుసేనాపురంకు చెందిన ఓ వ్యక్తి చెల్లెలు పెళ్లికి దాచిన సొమ్ము ఈ సంస్థలో పెట్టుబడి పెట్టడంతో వడ్డీ రాక పోగా అసలుకే మోసం వచ్చిందని లబోది బోమంటున్నారు. మండలంలోని పలు గ్రామాలైన వెంకటాపురం,గుమ్మకొండ, చిట్యాల, గ్రామాలకు చెందినవారే గాక ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు,డోన్ పట్టణానికి చెందిన అనేక మంది ఆ మోసగాని చేతిలో లక్షల రూపాయలు పెట్టినట్లు సమాచారం. ప్రతి నెల చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేక ఆలస్యం కావడంతో బాధితులు ఒక్కొక్కరు బయటికి వస్తున్నారు. ఈ తతంగమంత గత మూడు సంవత్సరాల నుండి దాదాపు 25 కోట్ల నుండి 30 కోట్ల రూపాయల వరకు వసూలు చేసినట్లు చెబుతున్నారు. డోన్ ,గుత్తి, కోడుమూరు, కర్నూలు వంటి ప్రాంతాలలో అధికంగా పెట్టుబడి పెట్టినట్టుగా సమాచారం అందుతుంది. సంస్థలో పెట్టుబడులు పెట్టి నెల నెల వడ్డీ అందకపోవడం మోసం చేసిన వ్యక్తి పోలిసుల అదుపులో ఉన్నట్లు తెలుసుకొని బాధితులు ఒక్కొక్కరు బయటకి వస్తున్నారు.

ఆదినుండి మోసమే...

అనంతపురం పెద్దవడుగూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు మొదటి నుండి మోసపూరిత చరిత్ర కలిగిన వ్యక్తి అని బాధితులు చర్చించుకుంటున్నారు. కొంతమంది స్నేహితులతో కలిసి అనంతపురం నందు డీఎస్సీ కోచింగ్ సెంటర్ నడిపి అక్కడ 90 లక్షల రూపాయలకు ఐపీ పెట్టి అక్కడి నుంచి కోసిగి గ్రామానికి వచ్చి అక్కడ ఓ ప్రవేట్ స్కూల్ నందు పన్నెండు వేల రూపాయలకు కొంత కాలం పని చేస్తూ అక్కడినుండి ఓ హెర్బల్ కంపెనీ మందుల అమ్మకం కొరకు డోన్ కు చేరుకుని నమ్మిన వారిని నట్టేటముంచాడని బాధితులు వాపోతున్నారు. ఇంత జరిగినా 340 మంది సభ్యులలో ఒక్కరు కూడా ఇతనిపై పోలీసుల కు పిర్యాదు చేయక పోవడం గమనార్హం.

అదుపులోకి రాని అతిసారా

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రం రుద్రవరంలో అతిసార కేసులు అదుపులోకి రాకపోగా సోమవారం మరో నాలుగు కేసులు నమోదు అయ్యాయి. వివరాల్లోకెళితే ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఇద్దరు చిన్నారులకు వాంతులు విరేచనాలు కావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరి చికిత్స పొందుతున్నారు. గత పది రోజుల నుంచి డయేరియాకేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు కలుషితం కాలేదని త్రాగునీరు వల్ల డయేరియా వ్యాపించలేదని అధికారులు అంటున్నారు. పారిశుద్ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వల్ల వస్తున్నాయా లేక ఇతర కారణాలవల్ల డయేరియా వస్తుందా అధికారులు చెప్పలేకపోతున్నారు. సోమవారం ఉదయం నలుగురు వాంతులు విరేచనాలతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స చేయించుకుంటున్నారు. అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వాంతులు విరేచనాలు ప్రబలకుండా కాలనీవాసులకు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యార్థులంతా ఉద్యమించాలి

విశాలాంధ్ర - డోన్ : విద్యారంగ పరిరక్షణ కోసం విద్యార్థులంతా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మండల సమితి సమావేశం నక్కి రామన్న భవన్లో జిల్లా కార్యవర్గ సభ్యుడు మనోజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు రంగనాయుడు, నాయకులు మోటరాముడు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్య ప్రతాప్,దనుంజేయుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో చదువుకోవడానికి ప్రతి ఒక్కరికి కూడా అవకాశం కల్పించాలని కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి విద్యను ప్రోత్సహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరంతరం విద్యార్థులు చదువుకునే సందర్భంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 77 లో ప్రవేశపెట్టి ప్రైవేట్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు స్కాలర్షిప్ మెజర్మెంట్ అందించకుండా మోసం చేసిందని, ఆ జీవోను కూడా రద్దు చేయాలని, జాతీయ విద్యా విధానం 117 జీవో రద్దు కోసం విద్యార్థులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేయర్స్ సురేషు, రంగరత్నం, ఎర్రి స్వామి, ఉదయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి, ప్రవీణ్, మహేష్, హేమంత్ రెడ్డి, అస్లాం, రాహుల్ తదితర అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

భక్తిశ్రద్ధలతో కార్తీకమాస పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాస ప్రారంభ మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుని పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్నానాల ఆచరించి స్వామి అమ్మవార్లకు కార్తీకదీపంలను వెలిగించి తమ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవటంతో శ్రీశైలం అంతా కూడా జనసంద్రంగా మారింది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేయడంతో పాటు భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లను కూడా పర్యవేక్షిస్తున్నారు. భక్తులు స్నానాలు చేసుకునేందుకు మరియు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు పాతాళగంగ వద్ద రిజె, పుష్కర్ణి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపాడు.

లక్ష దీపోత్సవం - పుష్కర్ణి హారతి

కార్తీక మాస మొదటి సోమవారం పురస్కరించుకొని ఆలయ పురస్కరణ వద్ద లక్ష దీపోత్సవం మరి పుష్కర్ణి పుష్కరిణి హారతి కార్యక్రమాన్ని ఆలయ అర్చక వేద పండితులు సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు.

కటకటాలల్లోకి కేటుగాడు

విశాలాంధ్ర - నంద్యాల : వరుస దొంగతనాలతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్న కేటుగాడు ఎట్టకేలకు కటకటాలలోకి వెళ్ళాడు. స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం ముద్దాయి అరెస్టుపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన వడ్డేసుబ్బరాయుడు విలాసవంతమైన జీవితం, అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడి 1997 సంవత్సరం నుండి దొంగతనాలు చేస్తున్నాడన్నారు. ఇప్పటివరకు ఇతనిపై నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, గడివేములలో మూడు కేసులు, నందివర్గంలో ఒక కేసు,డోన్ ఒక కేసు,మొత్తం ఇతనిపై ఏడు కేసులు నమోదు అయ్యాయి అని అన్నారు. అప్పటి నుండి పోలీసుల దృష్టిలో మోస్ట్ వాంటెడ్ దొంగగా ముద్రపడ్డ సుబ్బరాయుడు కోసం పోలీసులు గాలిస్తున్న ఎట్టకేలకు సోమవారం గడివేములకు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నారన్నారు. ఇలాంటి కేటుగాళ్లతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాల న్నారు. కార్యక్రమంలోఏఎస్ఐ,పోలీసులు వెంకటేశ్వర్లు,నాగార్జునతదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : పాత బస్టాండ్ సమీపంలోని కోయిలకుంట్ల, తాడిపత్రి రహదారిలో జురెరు వాగు పై నిర్మించిన బ్రిడ్జిపై జరుగుతున్న ప్యాచింగ్ పనులను ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కోయిలకుంట్ల పర్యటన ముగించుకుని బనగానపల్లె పట్టణానికి వచ్చే సందర్భంలో వంతెన పై జరుగుతున్న ప్యాచింగ్ పనులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ప్రధాన రహదారి కావడంతో మరమత్తులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

శవ రాజకీయాలు చేయడం వైసీపీకే దక్కుతుంది

విశాలాంధ్ర - నందికొట్కూరు : గత వైసీపీ ప్రభుత్వ పాలన ఐదేళ్లలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేసి శవ రాజకీయాలు చేయడం వైసీపీ కే చెల్లుతుందని తెలుగుదేశం పార్టీని విమర్శించడం సరికాదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పగిడ్యాల మండల పరిధిలోని ముచ్చుమర్రి గ్రామం బాలిక వాసంతి అత్యాచారానికి గురై, అదృశ్యమైన సంఘటన తెలుగుదేశంపార్టీకి బాధాకరంగా ఉందన్నారు. ఆదివారం వైసీపీ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులు వాసంతి కుటుంబాన్నికి ఆర్థిక సహాయం అందించడం సంతోషమే అని అయితే అధికార పార్టీ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని విమర్శించడం సమంజసం కాదన్నారు. చేతనైతే సహాయం చేయాలి తప్ప టిడిపి పార్టీ పై బురద చల్లడం మానుకోవాలని వైసీపీని హెచ్చరించారు. చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం సరే చనిపోయిన నాలుగు నెలలకు వైసిపి పెద్దలు వచ్చి సిగ్గుగా లేద అని అన్నారు. గుండాలకు రౌడీలకు మారు పేరు వైసిపే టిడిపిని విమర్శిస్తే తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. ఈ సమావేశంలో పగిద్యాల టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు మీనాక్షి, పట్టణ టిడిపి కౌన్సిలర్ గుంజుపల్లె భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి, రాష్ట్ర టిడిపి మైనార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి షకీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పంట బీమా ప్రీమియం చెల్లించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రబీ పంటకు సంబంధించి బీమా ప్రీమియం చెల్లించాలని ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల బీమా పరిహారం పొందాలంటే బీమా ప్రీమియం చెల్లించాలని, ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలు నష్టపోయినప్పుడు పరిహారం అందుకోవాలంటే పంటల బీమా పరిహారం రైతులే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వ్యవసాయ రుణాలు తీసుకోని రైతులు, కౌలు రైతులు గ్రామ సచివాలయాలు, ఉమ్మడి సేవా కేంద్రాలు ద్వారా పంటల బీమాను చెల్లించవచ్చని అన్నారు. ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతుల నుంచి బీమా ప్రీమియం మొత్తాన్ని బ్యాంకులే మినహాయించుకుంటున్నారన్నారు. డిసెంబర్ 15లోగా పంటల బీమా ప్రీమియం చెల్లించాలని ఏవో రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది లతమ్మ, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లో గుర్తుతెలియని శవం లభ్యం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు రిజర్వాయర్ లో సోమవారము గుర్తు తెలియని వ్యక్తి యొక్క శవాన్ని పోలీసులు గుర్తించారు. ఈ వ్యక్తి ఆకుపచ్చ బ్లూ కలర్, లైట్ గోధుమ కలర్ గల గల్ల ఫుల్ షర్టు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ , జీన్స్ ప్యాంటు పై గోధుమ కలర్ బెల్టు, నల్లని రంగు గల వెంట్రుకలు, వీపు బాగాన చర్మం బొబ్బలు కలిగి ఉన్నాడని,సమాచారం తెలిసిన వారు వెలుగోడు పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని ఎస్సై విష్ణు నారాయణ తెలిపారు.

కళాశాల రికార్డులు ఇప్పించండి..మహా ప్రభో



విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని ఎస్బిఐ కాలనీ వాసి పిఎంఆర్ కళాశాల అధినేత పబ్బు బాల చంద్రుడు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి తనకు రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తి నుండి తన కళాశాల సాధన డిగ్రీ కాలేజ్ కి సంబందించిన కళాశాల రికార్డులు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎఆ ర్ఎస్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ తాను స్టేట్ బ్యాంకు కాలనీలో గత 40 సంవత్సరాల నుండి నేను శ్రీ సాధన డిగ్రీ కాలేజ్ నడుపుకొంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నానని, ఆరోగ్యము బాగాలేక పోవడంతో రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తికి నా ఆఫీసుకు సంబంధించిన పూర్తి బాద్యతలు అప్పగించి కాలేజీని చూసు కోమని చెప్పడం జరిగిందని, తరువాత అతనిని రాయలసీమ యూనివర్సిటీ వారు ప్రిన్సిపల్‌గా ఉండే విద్యార్హత లేనందున కాలేజీ నుండి తీసి వేయడం జరిగిందని వివరించారు. నా ఆస్తి మీద కన్ను పడి,ఆస్తిని కాజేయాలని దురుద్దేశ్యంతో నన్ను బెదిరించి, కాలేజీకి సంబందించిన విద్యార్థుల అప్లికేషన్లు, ఒరిజినల్ సర్టిఫికేట్లు,రిజిస్టర్లు 2021 నుండి 2024 వరకు మొత్తం నాకు తెలియకుండా తెసుకెళ్ళాడని,నేను అవి అడిగితె అవన్నీ కాల్చి పడేస్తానని నన్ను బెదిరిస్తున్నాడని, కావున వాటిని ఇప్పించాలని పబ్బు బాలచంద్రుడు జిల్లా కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం ఇచ్చి వేడుకున్నట్లు తెలిపారు.

నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో నూతన బస్సుల సర్వీస్‌ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం ప్రారంభించారు. ఆళ్లగడ్డ నుంచి కర్నూలుకు రెండు నూతన సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కూడా రెండు సర్వీస్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నుంచి కర్నూల్ కు వెళ్లే బస్సులు 12 స్టాపులు ఉన్నాయని స్టాపులు తగ్గించాలని ప్రయాణికులు అడగడం జరిగిందని ఆర్ఎమ్ తో మాట్లాడి కచ్చితంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హైదరాబాద్ కు ఉదయం వెళ్లే సర్వీస్‌లు లేవని త్వరలోనే ఉదయం పూట హైదరాబాదుకు వెళ్లడానికి బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.తిరుమలకు, శ్రీశైలం కు వెళ్లే భక్తులకు బస్సు సర్వీసులు పెంచి ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ 20 వేలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ మున్సిపల్ టౌన్ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని అల్లూరు రోడ్డు ఐదవ సచివాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సచివాలయం కార్యదర్శి ఉస్మాన్ భాష వెల్ఫేర్ ఆఫీసర్ పుష్ప రాజు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోట వీధి సీనియర్ రైతులు సుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి,ఎన్ రామచంద్రారెడ్డి, రైతు సంఘం నాయకులు బి.రామకృష్ణ ,ఈ భాస్కర్ గౌడ్, షేక్షావలి, మాభాష, నజీర్, నారాయణ, ఏసన్న, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిబాబు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం (లక్ష రూపాయల సభ్యత్వం) తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హరిబాబును అభినందిస్తూ పార్టీ అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పని చేయాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అత్తారిల్లులా మారిన సచివాలయం

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలోని సచివాలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులకు అదొక అత్తారిల్లులా మారిందని, ఎప్పుడు పడితే అప్పుడు రావడం, ఎప్పుడు పడితే అప్పుడు పోవడం వీరికి మాములుగా మారిందని సీపీఐ మండల సహాయ కార్యదర్శి నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మారేళ్ళ సచివాలయంలో రైతుల కొరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయం రూ.20 వేలు ఇవ్వాలని, పంటల బీమా ప్రభు త్వమే చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.తిమ్మయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నాగరాజు తదితరులు కలిసి తాళం వేసిన సచివాలయానికి మెమో రాండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే అక్కడ ఉద్యో గస్తులు 11:30ని అయినా తాళాలు తెరవక పోవడం పట్ల ఆవేదన చెందారు. ఇది ప్రభుత్వ కార్యాలయమా, లేక వీరికి ఇది అత్తారిల్లా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధికారులు వీరిపై నిఘా ఉంచకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం, ఈ అలసత్వానికి నిదర్శనమన్నారు. సచివాలయానికి ప్రజలు ఎప్పుడొచ్చినా వీసీకి వెళ్లారనడం, లేదా ఫీల్డులోకి వెళ్లారనడం అలవాటయ్యిందన్నారు. ప్రజల వద్దకు పాలన అంటే పంచాయతీల్లో కార్యాలయాలు కట్టించి ఉద్యోగస్తులు ఇళ్లలో పడుకోవడమా అని అన్నారు. ఉదయం 11:30ని అయినా తాళాలు తెరవక పోవడం దేనికి నిదర్శనమో మండల అధికారులు ప్రజలకు తెలపాలన్నారు. ఇలాంటి సచివాలయ ఉద్యోగస్తులపై మండల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గుడిసే వేసుకున్న ప్రతి పేదోడికి పట్టాలివ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : నగరంలో పేద ప్రజలు ప్రభుత్వ స్థలంలో గుడిసె వేసుకున్న ప్రతి పేదోడికి ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు కోరారు. సోమవారం కలెక్టర్ ఆఫీస్‌లోని సునయన ఆడిటోరియంలో డీడీఆర్సీ సమావేశానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి రామానాయుడు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కలిసి వినతి పత్రం అందచేశారు. ఇల్లులేని నిరుపేదలు నగరంలో 2010 నుంచి ఇప్పటిదాకా సొంత ఇల్లు లేక ఇంటి అద్దెలు కట్టలేక పేదలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని సీపీఐ నాయకులు మంత్రికి వివరించారు. గత ప్రభుత్వానికి సీపీఐ ఆధ్వర్యంలో టిట్కో ఇండ్లని ఇందిరమ్మ ఇళ్లని పూర్తిచేసి ఇవ్వాలని, ఎన్నిసార్లు వినతి పత్రాలు ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా కర్నూలు నగరలోని పేద ప్రజలు సొంత ఇంటి కళను నెరవేర్చే విధంగా దృష్టి పెట్టి టిట్కో ఇందిరమ్మ గృహాలను పేద ప్రజల అందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలోని పేదలు ప్రభుత్వ స్థలాలో దాదాపుగా వెయ్యి కుటుంబాలు కొట్టాలు వేసుకొని నివాస ముంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని రోడ్లు, మురికి కాలువలు, కరెంటు, కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని మంత్రులను కోరడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి వి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న బీసన్న, గిడ్డమ్మ, అన్వర్, సోమన్న, కుమార్, మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

రేపు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

విశాలాంధ్ర - దేవనకొండ: కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాల ప్రతిపాదిత ప్రాంత పరిశీలన నిమిత్తం ఈనెల 6న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ పర్యటించనున్నట్లు సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో యురేనియం తవ్వకాలకు కేంద్రం 68 బోర్లకు అనుమతులు ఇవ్వడం వలన పరిసర 20 గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు, వారి పంట పొలాలకు, జీవరాశులకు తీవ్ర నష్టం కలిగించే దుస్థితి ఏర్పడింది. యురేనియం తవ్వకాలకు కేంద్రం ఇచ్చిన అనుమంతుల రద్దుకై పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో మరింత చైతన్య వంతం తీసుకురావడానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పర్యటన తోడ్పడుతుందని తెలిపారు. యురేనియం వల్ల నష్టపోయే దాదాపు 20 గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని తెలిపారు. సీపీఐ రామకృష్ణతో పాటు కప్పట్రాళ్ల పర్యటనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టిలు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

ఎండీయూ ద్వారా బియ్యం పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఎండీయూ ద్వారా బియ్యాన్ని పంపిణీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రేషన్ డీలర్లు కార్డు దారులకు ఇచ్చే రేషన్‌లో కోత విధుస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం హయాంలో ఇంటింటికి బియ్యాన్ని సరఫరా చేసి కార్డు దారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేదన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బియ్యం వేసుకోవాలంటే రేషన్ షాపు దగ్గర గంటల తరబడి గేటు బయట నిలబడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఎండీయూ ద్వారానే బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆయన హెచ్చరించారు.

టిడ్కో గృహాల్లో వసతుల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జగన్నాథ గట్టు వద్దనున్న టిడ్కో గృహాల్లో అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం అధికారులతో కలిసి కమిషనర్ టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలలో 255 బ్లాకుల్లో పదివేల గృహాలు ఉన్నాయన్నారు. అందులో నివాస ముంటున్న లబ్దిదారులు, ఖాళీగా ఉన్న గృహాలకు సంబంధించిన వివరాలతో పాటు విద్యుత్, తాగునీటి కనెక్షన్ వంటి వివరాలను తెలుసుకునేందుకు అధికారులు, సచివాలయ సిబ్బందితో సర్వే చేపట్టామన్నారు. వాటి ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని, గృహాల్లో మరమ్మత్తు పనులను చేపడతామని తెలిపారు. టిడ్కో డీఈ గుప్తా, నగరపాలక టిడ్కో స్పెషలిస్ట్ అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

అర్జీదారుల సంతృప్తే ముఖ్యం..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వస్తున్న ఫిర్యాదులను, అర్జీదారుల సంతృప్తే ముఖ్యంగా సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, ఆరోగ్యధికారి డా.కె.విశ్వేశ్వర్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ జి.రాజ శేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ శేషసాయి, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, డీపీవో ఉమేష్ పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల రైతుసేవా కేంద్రంలో కర్నూలు జిల్లా వనరులరుల కేంద్రం నుండి వచ్చిన సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏఓ హేమలత డీఆర్‌సీ వ్యవసాయ అధికారులు శశిధర్ రెడ్డి, మధుమతి ఆధ్వరంలో రైతులకు, రైతుసేవా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ ముహమ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహక కల్పించారు.

కల్తీ ఆహారంపై చర్యలు తీసుకోండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంతో పాటు నగర శివారులో హెూటల్ రెస్టారెంట్లలో జరుగుతున్న కల్తీ పైన దాడులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, డెసిగ్నేటెడ్ ఆఫీసర్ కుర్మానంద్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు శివాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, బీసన్నలు మాట్లాడుతూ కర్నూలు నగరంతో పాటు నగర శివారులో ఉన్న హెూటల్, రెస్టారెంట్లు రంగురంగు ప్రకటనలతో ప్రజలలో ఆకర్షించడమే కాకుండా ఆహారం రుచికరంగా ఉండేందుకు, మంచి రంగు కనపడేందుకు అధిక మోతాదులో కెమికల్స్ వాడుతూ, వాడిన వంట నూనె పదేపదే వినియోగిస్తూ ప్రజలకు క్యాన్సర్ వీటి వలన ప్రజలు ప్రాణాంతకమైన క్యాన్సర్, అల్సర్ లాంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. హెూటళ్లలోని వంటశాలలో పరిశుభ్రత పాటించకుండా కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. చికెన్, మటన్ లాంటివి డీ ఫ్రీజ్లో నిలువ చేస్తూ వారాల కొద్ది వాడుతున్న సందర్భాలు నగరంలో ఉన్నాయని, ఇలాంటి వాటిపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి శుభ్రత పాటించని హెూటల్స్, రెస్టారెంట్లు మరియు డీ ఫ్రిడ్జ్‌లో పెట్టిన చికెన్, మటన్ వాడుతున్న హెూటల్, రెస్టారెంట్లలను వెంటనే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-ఆస్పరి: మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న వరాలమ్మపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమ వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాటాడుతూ గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య కేంద్రంకు సక్రమంగా రావట్లేదని, సమయపాలన పాటించక పోవడంతో రోగులు, చిన్నపిల్లలు, బాలింతలు, వృద్దులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు విష జ్వరాలు సోకి ప్రైవేటు ఆసుపత్రులు ఆశ్రయిస్తున్నారని ఏఎన్ఎం దృష్టికి తీసుకువెళ్తే సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. నెల నెల చిన్న పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు వేయాల్సిన వ్యాక్సిన్లు వేయడం లేదన్నారు. తక్షణమే ఏఎన్ఎం వరాలమ్మపై చర్యలు తీసుకొని గ్రామంలోని అంటువ్యాధులపై ప్రజలకు, గర్భవతులకు, చిన్న పిల్లలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రఘురాం రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి, ఇస్మాయిల్, మండల నాయకులు ఈశ్వర్, షఫీ, బ్రహ్మయ్య, రామాంజిని, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలెన్ని మారినా మారని మహిళల జీవితాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో దేశంలో ప్రభుత్వాలు మారుతున్నా మహిళల జీవితాలు మారడం లేదని మహిళల పైన అత్యాచారాలు ఆగడం లేదని ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి.భారతి ఆవేదన వ్యక్తం చేశారు. సీఆర్ భవన్ నందు ఏపీ మహిళా సమాఖ్య నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న భారతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదన్నారు. వేలమంది మహిళలు కనుమరుగైపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేసిన ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు రాష్ట్రంలో ఆరు నెలల పసికందు నుండి 60 ఏళ్ల పండు ముసలి మహిళల పైన జరుగుతున్న అత్యాచారాల గురించి ఎందుకు నోరు మెదవడం లేదని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రానికి హెూం శాఖ మంత్రిగా మహిళలు చేశామని గొప్పలు చెప్పుకునే కూటమి నాయకులు రోజురోజు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని ఆమె నిలదీశారు. మొన్న ముచ్చుమారిలో, నిన్న నాగటూరు, సంఘటనలు మరువక ముందే నేడు తిరుపతిలో మూడేళ్ల పసికందుపైన కామాంధుడు అత్యాచారం సంఘటన మహిళలను కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఆఫీస్ బేరర్ పావని, శైలజ, వెంకటేశ్వరమ్మ, మునెమ్మ, ఆశా బేగం పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారమివ్వాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : గుట్టపాడు గ్రామంలో ఓపెన్ బ్లాస్టింగ్‌లో దెబ్బతిన్న ఇళ్ళకు నష్టపరిహారం అందచేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల తహశీల్దార్ విద్యాసాగర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఓర్వకల్లు మండల సహాయ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ జయరాజ్ స్టీల్ ప్లాంట్ ఓపెన్ బ్లాస్టింగ్ వల్ల ఫ్యాక్టరీ పేల్చిన పేలుళ్ల ద్వారా వంద ఇళ్ల వరకు బీటలు పారాయన్నారు. ఇంట్లో నివసించాలి అంటే భయభయంగా ఉందని, గతంలో చాలా సార్లు అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఇంతవరకు ఏలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు ఒక్కొక్క ఇంటికి రూ.5ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. జయరాజ్ స్టీల్ ప్లాంట్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకు చాలామందికి నష్టపరిహారం ఇవ్వలేదని, తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాష, రైతులు సుంకన్న, అయస్వాములు మహమ్మద్ మియా పాల్గొన్నారు.

వైఎస్సార్ఎస్‌యూ నుండి ఏఐఎస్ఎఫ్‌లో చేరిక

విశాలాంధ్ర- ఆదోని క్రైం: వైఎస్సార్ఎస్‌యూ నుండి పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్‌లో లింగప్ప, శేఖర్, అంజి, చరణ్, సంజీవ్, మహేంద్రలతో పాటు మరో 15 మంది చేరడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్‌బాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏఐఎస్ఎఫ్‌లో పని చేసి కుటుంబ పరిస్థితుల కారణంగా 2021లో వైఎస్సార్ఎస్‌యూలో చేరిన లింగప్ప తిరిగి మరలా ఏఐఎస్ఎఫ్‌లోకి చేరడం జరిగిందన్నారు. నూతన నాయకత్వం ఆదోనిలో విద్యారంగ సమస్యలపై శ్రమించి అలుపెరగని పోరాటాలు చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం లింగప్ప మాట్లాడుతూ జిల్లా సమితి, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి వుంటానని, గతంలో చేసిన తప్పులు చేయనని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి వుంటానని అన్నారు. ప్రాంతీయ విద్యారంగ సంస్థలపై విద్యార్థులను కలుపుకొని పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి, నాయకులు శివ, శ్రీకాంత్, మోహన్, వీరేష్, రమేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర- ఆదోని : నంద్యాల జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌ను టీటీడీ బోర్డు మెంబర్‌గా ఎన్నుకోవడంతో సోమవారం ఆయన్ను కర్నూలులోని నివాసం కలవడం జరిగిందని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బసాపురం వెంకటేష్‌చౌదరి, నియోజకవర్గ టీడీపీ నాయకులు సూర్యనారాయణ, జనసేన ఇన్‌చార్జ్ మల్లప్ప, మారుతీ నాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి తగిన స్థానం కల్పిస్తారని, మల్లెల రాజశేఖర్‌కి టీటీడీ మెంబర్‌గా ఎన్నుకోవడం ఉమ్మడి కర్నూలు జిల్లాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు కల్లుబావి మల్లికార్జున, వీరేష్, వంశీ, సుధాకర్, నరహరరెడ్డి పాల్గొన్నారు.

రైల్వే ప్రాజెక్టు నిర్మాణం కొరకు స్థల పరిశీలన..

విశాలాంధ్ర- చిప్పగిరి: రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు రైతులకు సంబంధించిన పొలాలను పరిశీలించడం జరుగుతుందని మండల సర్వేయర్ నారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోనే దౌల్తాపురం గ్రామ సమీపంలోని రైల్వే డబుల్‌లైన్ నిర్మాణం కొరకు రైతులకు సంబంధించిన పొలాలను గ్రామ రెవెన్యూ కార్యదర్శి కొండా పెద్దన్న ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ రైల్వే డివిజన్లోని పడమటి గుంటకల్ నుండి మల్లప్ప గేటు కంటోన్మెంట్ వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన రైల్వే డబుల్ లైన్‌కు సంబంధించి రైతుల నుండి సేకరించిన స్థలమును పరిశీలించడం జరిగిందన్నారు.

అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు వెంటనే ఇవ్వాలి : ఏపీ రైతు సంఘం

క్రిష్ణగిరి

ఆదోని రూరల్

కోడుమూరు

వెల్దుర్తి

పత్తికొండ

విశాలాంధ్ర-నందవరం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం రూ.20 వేలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ నందవరం గ్రామ సచివాలయం-1లో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందని, అందులో అన్నదాత సుఖీభవ పథకం ఉందన్నారు. రాష్ట్రంలో 60 శాతం మంది రైతులు సన్నకారు, మధ్య తరగతి రైతులకు ఆర్థిక సహాయం ఎంతో అవసరమని, కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు కావస్తున్న జాప్యం చేస్తున్నందుకు రైతులు నిరాశ చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అన్నదాత సుఖీభవ పథకం రైతులందరికీ రూ.20 వేలుఅందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, విజయకుమార్, ఆంజనేయులు, ముని, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన మేటీపై విచారణ

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్ ఈడిగ గజేంద్ర గౌడ్ అవినీతికి పాల్పడ్డాడని గ్రామ ప్రజలు మాదిగ నాగరాజు, బొగ్గుల ప్రభుదాసు ఇచ్చిన సమాచారం మేరకు వివిధ పత్రిక పత్రికలో వచ్చిన సమాచారం మేరకు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు ఏపీడీ అల్లిపీరన్, క్లస్టర్ ఇంచార్జి బషీర్, ఏపీఓ మొహమ్మద్ బాష, పంచాయతీ సెక్రటరీ మద్దిలేటి, ఈసీ ఉస్మాన్,టీఏ రోగెన్నల ఆధ్వర్యంలో పెద్దమర్రివీడు గ్రామంలో సీనియర్ మేట్ గజేంద్రపై విచారణ చేయడం జరిగింది. కొంతమంది పేర్లపై వారు పనికి రాకున్నా, పనికి వచ్చినట్లు హాజరు వేసుకొని, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు. సీనీయర్ మేట్ ఈడిగ గజేంద్ర గౌడ్‌పై విచారణ చేసి, ఉన్నాతా అధికారుల దృష్టికి నివేదిక పంపిస్తామని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తెలిపారు.

కోమాలో ఉన్న బాధితుడిపై అత్యాచార కేసు నమోదు చేయడం సిగ్గుచేటు

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం హలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన దళిత యువకుడు ఉమేష్‌పై, అదే గ్రామానికి చెందిన వారు దాడి చేసిన ఘటనలో ఉమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ సోమవారం గూళ్యం గ్రామానికి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. దాడి జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకండి, మీకు ఎమ్మార్పీఎస్ దండోరా కమీటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ అధ్యక్షతన ఎస్సీ కాలనీ వాసులతో సమావేశమై గ్రామంలో ఎదుర్కొంటున్న కుల వివక్షత, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాదిగ ఉమేష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామని, దాడిలో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయి కోమాలోకి వెళ్ళిన వ్యక్తిపై రెండు రోజుల తర్వాత పోలీసులు కౌంటర్ కేసులో భాగంగా రేప్ కేసు నమోదు చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ, ఆలూరు తాలుకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు మాదిగ, చిప్పగిరి, హళహర్వి మండలాల అధ్యక్షులు కరెంటు గోవిందు మాదిగ, బాపురం వీరేష్ మాదిగ, నవ్యాంధ్ర శాసం రామాంజ నేయులు మాదిగ, గూల్యం సర్పంచ్ ఉలిగమ్మ, వారి కుమారుడు నాగరాజు, ఎమ్పీటీసీ మల్లికార్జున, నాయకులు విజయ్ కుమార్, గంగప్ప, వినిత్, నవీన్, గాదిలింగప్ప పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సి.బెళగల్: ఈ నెల 9, 10 తేదీలలో జరిగే యూటీఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏటీ తిమ్మన్న, జిల్లా కార్యదర్శి బి.కిషోర్ కుమార్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గూడూరు మండలంలో భారీ ఎత్తున నిర్వహించబడుతున్న యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలకు కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సభలకు సంబంధించిన బ్యానర్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏటీ తిమ్మన్న, జిల్లా కౌన్సిలర్ బి.కిషోర్ కుమార్, ఎం .హనుమంతు, మండలం అధ్యక్షుడు బి.మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.హనుమన్న పాల్గొన్నారు.

KURNOOL MUNICIPAL CORPORATION

e-Procurement Notice

Tender Notice No.14-1 to 14-4/General Funds/EE&SE/Knl/24-25, dt.04-11-2024 (3 days short tender) & Tender Notice No.14-5 to 14-8/General Funds/EE&SE/Knl/24-25, dt.04-11-2024 (7 days short tender) & Tender Notice No.1-1 to 1-3/15th Finance Commission Grant/ EE & SE/Knl/24-25, dt.04-11-2024 (7 days short tender)

Name of the Scheme	General Funds (3 days short tender)	General Funds/15th Finance Commission Grant (7 days short tender)
No of works	04	04/03
Bid document download starting date	05/11/2024 at 5:30 P.M	06/11/2024 at 5:30 P.M
Bid document download end date	08/11/2024 at 4:00 P.M	14/11/2024 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	08/11/2024 at 5:00 P.M	14/11/2024 at 5:00 P.M
Commercial Bid Opening Date	08/11/2024 at 5:30 P.M	14/11/2024 at 5:30 P.M

Further details and Corrigendum can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.

Sd/- Commissioner,
Kurnool Municipal Corporation,
Kurnool.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 05, నవంబర్ 2024

మంచినీటి పథకాల వద్ద ఇసుక తరలింపుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : హంద్రీనదిలో మేజర్ గ్రామపంచాయతీ మంచినీటి పథకం సరఫరాకు వేసిన బోర్ల వద్ద ఇసుకను తరలిస్తున్నారని,మంచినీటి పథకాల వద్ద ఇసుక తరలించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ బి భాగ్యరత్న తహసిల్దార్ వెంకటేష్ నాయక్‌ను కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం గ్రామ కార్యని ర్వాహణాధికారి అజయ్ భాస్కర్‌తో కలిసి పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేష్ నాయక్ ను కలుసుకొని మంచినీటి పథకాల వద్ద ఇసుక తరలింపును అరికట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి కొందరు అక్రమార్కులు వ్యాపారంగా మార్చుకొని హంద్రీనది నుండి ఇసుకను యదేచ్ఛగా తరలిస్తున్నారని చెప్పారు.మంచినీటి పథకాల వద్ద ఇసుక తరలిస్తున్న కారణంగా మంచినీటి పథకాల బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడి మంచినీటి సమస్య తీవ్రతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు అవసరాల కోసం కొందరు,మరికొందరు ధనార్జన ధ్యేయంగా భారీగా ఇసుకను తరలించి, నిలువ చేస్తుండడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తహశీల్దార్ స్పందిస్తూ హంద్రీ నది నుండి ఇసుకను తరలించేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతులు తప్పనిసరి అయ్యేలా చర్యలు తీసుకుంటా నన్నారు. హంద్రీ నదిలో ప్రతిరోజు వీఆర్ఏలు పర్యవేక్షించేలా చర్యలు చేపడుతామన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతి ఉన్నవారికి మాత్రమే ఇసుక తరలించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, లింగమూర్తి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీయల్ హబ్‌తో వలసలు అరికడతాం : రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు అరికడతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లో జరిగిన యన్.డి.ఎ కూటమి పక్షాల నాయకుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఇరిగేషన్ మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా రావడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడ వరదల్లో ఆయన కష్టపడిన తీరు రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. ఇక ఎన్నికల సమయంలో కర్నూలు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలు స్థాపించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల రాకతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తప్పకుండా వస్తాయన్నారు. ఇక తాను ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు పార్టీ సూపర్ 6 పథకాలు తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఎక్కువ ఆదాయం ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వనంత పెన్షన్‌ను ఏపీలో ఇస్తున్నట్లు టీజీ భరత్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతకుముందు ఆయన కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి రైతులతో మాట్లాడారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో జరిగిన డీడీఆర్సీ మీటింగ్లో పాల్గొన్నారు.

మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు

విశాలాంధ్ర - నంద్యాల : బీజేపీ నంద్యాల జిల్లా సంఘటనా పర్వ్ కార్యశాల రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు అధ్వర్యంలో రాష్ట్ర నాయకులు చంద్రమౌళి అధ్యక్షతన మండల అధ్యక్షులు ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కశెట్టి కృష్ణమూర్తి, లింగన్న, ఇంటి అధినారాయణ, బీవీ సుబ్బారెడ్డి, అన్ని మండల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ బిజెపిని మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కరాటెలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణానికి చెందిన లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినందుకు కరస్పాండెంట్ డా.ఎంఎఫ్ ఇమ్మానియేల్ అభినందించారు. జిల్లాస్థాయి కరాటే పోటీలలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులు జిల్లా జీత్ కునే దు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియం నందు జిల్లా స్థాయి కరాటే పోటీలు మరియు రాష్ట్రస్థాయి సెలక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో వెలుగోడు పట్టణానికి చెందిన లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు జె అశ్వక్ ఫుల్ హాక్ 40 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, వై.నాగ జస్వంత్ రెడ్డి 85 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజీల కేటగిరి నందు మూడో స్థానం సాధించారు. రాష్ట్ర స్థాయికి ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన మాస్టర్ చంద్రబాబును అభినందించారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజేత బనగానపల్లె

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని శెట్టివీడు గ్రామంలో మార్థోమా చర్చి 26వ వార్షికోత్సవం సందర్భంగా 2 రోజుల పాటు నిర్వహించిన వాలిబాల్ టోర్నిలో బనగానపల్లె పట్టణానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో బాచేపల్లె జట్టు, మూడవ స్థానంలో మైదుకురు జట్లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.7.500లు, మూడవ బహుమతి రూ.5 వేల నగదును దాతలు వైసీపీ నాయకులు చిన్న భికారి,టిఎన్ మహబూబ్‌బాషలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తలారి నరసింహ్ములు, షాలోమ్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఈనెల 9, 10, 23, 24 తేదీలలో మండలంలో నిర్వహించనున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే ఓటర్ కార్డులలో చిరునామాలో మార్పులు, తేడాలు ఉంటే సవరణ చేసుకోవచ్చన్నారు. ఈ నాలుగు రోజులు బిఎల్‌ఓలు పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని వారికి దరఖాస్తులు అందజేయవచ్చునని వెల్లడించారు.

కోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర- ఆదోనిక్రైం: కోర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇండియన్ లాయర్స్ అసోషియేషన్ ఆదోని యూనిట్ న్యాయవాదులు విజయభాస్కర్‌రెడ్డి, నాగరాజు, ఇస్మాయిల్, హనుమేష్, కృష్ణలు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌కు స్పందనలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 2021 సెప్టెంబర్ 19వ తేదిన అప్పటి ఆంధ్రప్రదేశ్ గౌరవ చీఫ్ జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి రూ.15కోట్ల నిధులతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగిందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నేటికి కోర్టు భవనం పనులు పూర్తి కాలేదని తెలిపారు. ప్రస్తుత కోర్టు భవనాలను మున్సిపల్ భవనాల్లో నడుపుతున్నారని, వెంటనే కోర్టు భవనం నిర్మాణం పూర్తి చేసే దశగా సబ్ కలెక్టర్ చొరవ చూపి పనులు వేగవంతంగా సాగేలా చూడాలన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం మెడ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: దళిత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ నిత్యం పని చేస్తుందని క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ ఏఈ, ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిదాస్ ఈరన్న చెప్పారు. సోమవారం కర్నూలులో మెడ్ జిల్లా అధ్యక్షురాలు బెన్నెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెడ్ 7వ రాష్ట్ర మహా సభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిదాస్ ఈరన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రములోను మెడ్ దళిత ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించి, దళిత కుటుంబాలకు అండగా ఉంటుం దని తెలి పారు. రాష్ట్రములో వచ్చిన వరదల సమయంలో మెడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ ఆధ్వర్యంలో దళిత కుటుంబాలకు ఆర్థిక, సరుకులు సరఫరా చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షురాలు బెన్నె మ్మ మాట్లాడుతూ ఈ నెల 9న గుంటూరులో జరిగే 7వ రాష్ట్ర మహా సభలకు జిల్లా నుండి దళిత ఉద్యోగులు పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మెడ్ రాష్ట్ర కన్వీనర్ డి.రాజ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైసర్ జి.సుమనరాణి, కాంకర్ గ్రూప్ అఫ్ కాలేజెస్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

చెంచు కాలనీల్లో సమగ్ర సర్వే పరిశీలన

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని డి.వనిపెంట చెంచు గూడెంలో, పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో సమగ్ర సర్వేను సోమవారం ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెంచుల సమగ్రాభివృద్ధిపై సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా చెంచులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. 34 కాలమ్స్‌తో కూడిన సమగ్ర సర్వేను రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. చెంచుల కాలనీలోని ఇళ్లలో మౌలిక సదుపాయాలు, టాయిలెట్ వసతులు, రోడ్లు, తాగునీరు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రెవిన్యూ పరమైనభూస్యలుతదితర అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. చెంచు ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈఓఆర్‌డి తాహీర్‌హుసేన్, పంచాయితీ కారదర్శులు మనోజ్, ఫైరోజ్, వీఆర్‌ఓలు సోహెల్,శారదమ్మ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి: తల్లి బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి మాతా శిశు మరణాలను నివారించాలని డీపీఎంఓ డాక్టర్ ఉమా అన్నారు. సోమవారం మండల పరిధిలోని సీహెచ్ ఎర్రగుడి సచివాలయం తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గర్భవతులను గుర్తించి వెంటనే వైద్య పరీక్షలు చేయించి, మాత శిశు సంరక్షణ కార్డును జారీ చేయాలన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యం మరియు మాతా శిశు మరణాల నివారణ పై ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించి, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. శిశు సంరక్షణ కార్డు తీసుకొని గర్భవతులు తప్పనిసరిగా వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ విజయరాజు, డాక్టర్ వరప్రసాద్, సిబ్బంది గజేంద్ర రెడ్డి, అలివేలమ్మ, బ్రహ్మేంద్ర, మురళి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా కలిగి ఉండాలని బ్రాహ్మణ కొట్కూర్ ఎస్సై తిరుపాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల సైబర్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో భాగంగానే విజేతలైన ఫాతిమా బీ, శరణ్య, ఎస్.సమ్రీన్ లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించి వీటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు పి.రఫీ అహ్మద్, డి.ఈశ్వరయ్య, డి.అల్లి హుస్సేన్, నౌమాన్ హుస్సేన్, ఉపాధ్యాయురాలులు నాగ సుశీల, శివమ్మ, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పంటల నమూనాలను సేకరించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - రుద్రవరం: వ్యవసాయ రైతులు నకిలీ విత్తనాలతో నాటిన వరి పంటను పరిశీలించి వాటి నమూనాలను సేకరించడం జరిగిందని జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చిన్న కంబలూరు గ్రామ రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి వరి పంటను సాగు చేసి పంటలో కల్తీ కనబడడంతో వారి ఫిర్యాదు మేరకు వరి పంటను క్షేత్రస్థాయిలో అధికారులు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. శాస్త్రవేత్తలు రామకృష్ణ రావు, రవికుమార్, గాయత్రి,విస్తరణ అధికారి రాజు ,రైతు సేవ కేంద్ర సిబ్బంది చానిక్యుడు, నవీన్ కుమార్ రెడ్డి, రేష్మ, శివకృష్ణ, నాగ పనింద్ర కుమార్ పాల్గొన్నారు.

లేడీ అఘోర ఆత్మకూరులో ప్రత్యక్షం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: తెలంగాణా రాష్ట్రంలో ఇటీవల వైరల్ అవుతున్న లేడీ అఘోరా ఆదివారం అర్ధరాత్రి నంద్యాల జిల్లా ఆత్మకూరులో ప్రత్యక్షం అయింది. తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో మొదట ప్రత్యక్షమైన అఘోరా ఇటీవల తెలంగాణాల పలువిషయాల్లో ఆమె సంచలనం అయ్యారు. ఈ నెల ఒకటో తేదీన ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఆత్మార్పణ చేసుకుంటానని ప్రకటన చేయడం సంచలనం చోటుచేసుకుంది. తెలంగాణా పోలీసులు అఘోరాను మహారాష్ట్రలో వదలి వచ్చారు. అయితే ఆదివారం అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా ఆత్మకూరులో వాహనం తానే స్వయంగా నడుపుకుంటూ దోర్నాల వైపు వెళ్ళారు. బైర్లూటీ చెక్‌పోస్టు దాటినట్లు సమాచారం. అక్కడ నుండి అఘోరీ మాతా శ్రీశైలం వెళ్ళారా లేక విజయవాడ వైపు వెళ్ళారా అనేది తెలియవలసి ఉంది. కార్తీక సోమవారం కావడంతో శ్రీశైల భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి వార్ల దర్శనం వెళ్ళారా లేక విజయవాడ వైపు వెళ్ళి బాలాత్రిపురసుందరి దేవి దర్శనం వెళ్ళారా అనేది తెలియవలసి ఉంది.

క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : విద్యార్థులలో వారి ప్రతిభను జ్ఞాన శక్తిని పోటీ తత్వాన్ని పెంచాలనే ఉద్దేశంతో ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీల నిర్వహించడం జరిగిందని మల్లెల అల్ఫ్రెడ్ రాజ్ తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక భాష్యం స్కూల్ నందు ప్రిన్సిపాల్ కవిత, మాజీ కౌన్సిలర్ మధుబాబు, ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీ బహుమతుల ప్రదాత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ మరియు క్విజ్ నిర్వాహకుడు ఆంఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీలో భాష్యం స్కూల్, గుడ్ బేస్ స్కూల్, మాచాని సోమప్ప గర్ల్స్ హై స్కూల్, కస్తూరి స్కూల్, మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీ వేణు విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లోని ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ ఈ పోటీలో మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని ఎస్.ధనియా షగునా మొదటి బహుమతి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు కృష్ణ, మాజీ కౌన్సిలర్లు దయా సాగర్, మధు బాబు, మల్లి, శివ, గౌడ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ కర్ణాటక మధ్యాన్ని భారీ ఎత్తున పెద్ద తుంబలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పెద్ద తుంబలం ఎస్సై మహేష్ కుమార్ సిబ్బందితో మాంత్రిక గ్రామంలో తనిఖీలు నిర్వహించగా కురువ హుసేనప్ప,హనవలు గ్రామానికి చెందిన గిరిబాబు అను వ్యక్తుల అమ్మకపుస్తావురాలపై దాడి నిర్వహించి అక్రమ మద్యం 12 బాక్సులు, ఒక మోటార్ సైకిల్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మహేష్ కుమార్ తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబడిన మద్యాన్ని నిందితులను సోమవారం స్టేషన్ ఆవరణంలో మీడియా ముందు చూపారు.

యువకులను ఉపాధి మార్గం వైపు మళ్లించండి

విశాలాంధ్ర - వెలుగోడు : గ్రామీణ ప్రాంతాలలోని యువకులను ఉపాధి మార్గం వైపు మళ్ళించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని డిఎల్‌పిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎం.పి.డి.ఓ కార్యాలయం నందు స్కిల్ సెన్సెస్ సర్వే కు సంబంధించి సచివాలయం సిబ్బందికి అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి యువకుల యొక్క చదువు నైపుణ్యము తెలుసుకొని వారిని ఉపాధి మార్గం వైపు వెళ్లేలా ఒప్పించాలని సూచించారు.

కరాటే విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా జీత్ కునే దో కరాటే సంఘం ఆధ్వర్యంలో జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, క్రీడా భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అతిథులుగా పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. కటాస్, కుమితే విభాగాలలో వివిధ వయస్సు కేటగిరీలలో పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరాటే క్రీడ వలన బాలలలో శారీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడి స్తాయని ఆత్మవిశ్వాసం మెరుగవుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని తద్వారా వారు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సాహం అందించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, క్రీడా భారతి నంద్యాల జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎ. పి. రెడ్డి,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ బాష, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనిషా రెడ్డి, రమణ, జాషువా, అఫ్జల్, ఉదయ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆర్ఆర్ అకాడమీ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆళ్లగడ్డకు చెందిన ఆర్ఆర్ అకాడమీకి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఇటీవల జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ క్రికెట్ సెలక్షన్లు నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ క్రీడాకారులు రిశ్వ హర్షిని, హేమంత్ నాయక్, అక్షర, వివేకా నంద, కార్తీక్ నాయక్, వెంకటేష్, నాగార్జున, విశ్వ నాథ్ తదితరులు ఖోఖో, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, వివిధ క్రీడల్లో ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారని ఆర్ఆర్ అకాడమీ సీనియర్ క్రీడా కారుడు రామకృష్ణ అన్నారు. ఆర్ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్వీఎన్ హరి ప్రసాద్ రెడ్డి, సుజాత, డాక్టర్ ఏవి రామ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, వేణు, వంశీ, భువన శేఖర్ తదితరులు రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ తెలుపుతూ మన ఆళ్లగడ్డ నుండి బాలికల విభాగంలో క్రికెట్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం ఇదే మొదటిసారి అని, రీశ్వ హర్షినికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ సుబ్బరాయుడును అభినందించారు.

ముస్కాన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మంత్రాలయం: క్రీడల్లో జాతీయ స్థాయికి చేరుకున్న విద్యార్థిని షేక్ ముస్కాన్‌ను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, అభినందించారు. సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురం లోనూ, మాధవరంలో వ్యాయామ ఉపాధ్యాయులు బసవరాజు నరసింహ రాజులు విద్యార్థినీలతో కలసి విషయం వివరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9 వ తరగతి చదువుతున్న షేక్ ముస్కాన్‌తో ఇతర విద్యార్థినీలను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రోత్సాహానికి తమవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చినట్లు వ్యాయామ ఉపాధ్యా యులు తెలిపారు. నవంబర్ నెలలో జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో జరిగే 68వ ఎస్జీఎఫ్ అండర్ 14 జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుందని పేర్కొన్నారు. మండలంలోని పాఠశాల నుంచి విద్యార్థినిని జాతీయ స్థాయిలోకి క్రీడారంగంలో రాణించేందుకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను వారు అభినందించారు.

కాలువలపై అక్రమ కట్టడాలను తొలగించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల సైడ్ కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి, రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సీపీఐ(ఎం) మండల నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలోని పబ్లిక్ గ్రీవెన్స్ లో ఏవో ప్రసాద్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరణ పనులను అంబేద్కర్ సర్కిల్ నుండి ఊరు వాకిలి వరకు చేపట్టి, సైడ్ కాలువలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. షాపు యజమానులు దాదాపు 15 అడుగుల వరకు ముందుకు వచ్చి అక్రమంగా రేకుల షెడ్లను నిర్మించుకొని రోడ్డుపైకి రావడం జరిగిందని,రోడ్డుపై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తుల దగ్గర వ్యాపారస్తులు వేలకు వేలు బాడుగులు వసూలు చేస్తున్నారని, అక్రమంగా నిర్మించిన కట్టడాలు ముందుకు రావడంతో ట్రాఫిక్ సమస్య మరింత విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అక్రమ కట్టడాలను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. సిపిఎం నాయకులు ప్రభాకర్, వలి పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : విద్యార్థులకు భగవద్గీతను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టాలని అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నవనంది హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని, అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నవనంది విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పుస్తక ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైద్య అధికారి మోక్షేశ్వరుడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు శివశంకర రెడ్డి, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందించారు.

యాగంటిలో మంత్రి బీసీ దంపతులు ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - బనగానపల్లె : కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకున్న యాగంటి పుణ్యక్షేత్రంలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు యాగంటికి చేరుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, ఆలయ ఈవో చంద్రుడు, అర్చకులు, వేదమంత్రాలు పట్టిస్తూ పూర్ణ కుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలోని గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం గర్భగుడిలో కొలువైన ఉమామహేశ్వర స్వామిని దర్శించు కున్నారు. స్వామివారికి మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు మంత్రి బీసీ దంపతులను ఆలయ మర్యాదలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లా డుతూ యాగంటి ఉమామహేశ్వర స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ ఈవో చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, తిరుమ లయ్య, బాలరాజు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.